నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 06, జనవరి 2024 పేజీలు: 04



# భూమిలేని నిరుపేదలకు ₹12,000 ఆర్థిక చేయూత

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం చారిత్రాత్మకం
## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

**అన్నదాతల అభ్యున్నతిని దృష్టిలో** ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు రైతులకు అన్ని విధాలుగా లబ్ధిచేకు రుస్తున్నాయని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రైతు భరోసాను 12వేలకు పెంచిందన్నారు. గత ప్రభుత్వం కేవలం 10 వేలు రైతు బంధు ఇచ్చిందని అంతకంటే ఎక్కువగా రైతు భరోసా పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది ఎకరానికి 12వేల చొప్పున రైతులందరికీ పెట్టుబడి సాయం చెల్లించాలని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి షరతుల్లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ప్రతీ ఎకరానికి రైతు భరోసా చెల్లింపు జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చెల్లించినట్లుగా రాళ్లు రప్పలు, రోడ్లు రహదారులకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా నిలిపివేయడంతో నిజమైన రైతన్నలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ నెల 20వ తేదీలోగా అనర్హులను గుర్తించి తొలగించే ప్రక్రియను ప్రత్యేక అధికారుల బృందం చేపడుతుందని తెలిపారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నాటికి 75 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఈ రిపబ్లిక్ డే ఉత్సవాల ను పురస్కరించుకుని అదే రోజు నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందని దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్థికంగా అదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేయున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# తొర్రూరు మండల తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులుగా తాళ్ల మల్లయ్యగౌడ్



తొర్రూరు,(నేటి ఫోకస్ న్యూస్)-జనవరి 5:

**మండల కేంద్రములో నిన్న తెలంగాణ** ఉద్యమకారుల సంఘం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా మాటేడు గ్రామానికి చెందిన తాళ్ళ.మల్లయ్య ఎంపికయ్యారు. అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2006 నుండి ఉద్యమ కారులు ఎంతో కష్టపడ్డారు, ధర్నాలు, రాస్తారోకోలు, మిగతా 2లో..

# సాగు భూమి ప్రతి ఎకరాకు రైతు భరోసా

## అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



వివరాలు 02లో..

# ఏడంతస్తులు నేలమట్టం..

- మాదాపూర్ ఖానామెట్‌లో విరుచుకుపడ్డ హైడ్రా
- బాహుబలి బుల్డోజర్‌తో కూల్చివేత
- అయ్యప్పసొసైటీలో ఉన్నవన్నీ దాదాపు అక్రమ కట్టడాలే
- హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి5:

మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో హైడ్రా బాహుబలి బుల్డోజర్ హల్‌చల్ చేసింది. సొసైటీలోని ఏడంతస్తుల భవనాన్ని ఆదివారం కూల్చేసింది. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామం మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని సర్వే నంబర్ 11/5లో ప్లాట్ నంబర్ 5/13 పేరిట 684 గజాల స్థలంలో 100 ఫీట్ల రోడ్డుకు ఆనుకొని చేపట్టిన ఏడంతస్తుల (సెల్లార్ నుంచి జీ ప్లస్ 5) భవనాన్ని హైడ్రా, జీహెచ్‌ఎంసీ అధికారులు నేలమట్టం చేయించారు. జీహెచ్‌ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను ఖాతరుచేయకుండా సెల్లార్, గ్రౌండ్‌ఫ్లోర్ సహా ఏడంతస్తులు నిర్మించడంపై స్థానికుల ఫిర్యాదు మేరకు కూల్చివేసినట్టు హైడ్రా అధికారులు తెలిపారు. కూల్చివేత నేపథ్యంలో భవనం వద్ద భారీగా పోలీసులు, హైడ్రా డీఆర్‌ఎఫ్ సిబ్బందిని మోహరించారు. శనివారమే హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్థానిక అధికారులతో కలిసి భవనాన్ని పరిశీలించారు. ఎలాంటి సెట్ బ్యాక్ వదలకుండా, పార్కింగ్ సౌకర్యం, ఫైర్‌సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోకుండా సెల్లార్‌లోనే కిచెన్ నిర్మాణానికి ఏర్పాట్లు చేయడాన్ని తీవ్రంగా పరిగణించారు. భవన యజమానులు ఎవరి ఉత్తర్వులనూ లెక్కచేయకుండా అక్రమంగా నిర్మిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే భవనాన్ని కూల్చేయాలని జీహెచ్‌ఎంసీతోపాటు కలిసి హైడ్రా బృందాన్ని ఆదేశించారు. దీంతో హైడ్రా బృందం ఆదివారం ఉదయమే అయ్యప్ప సొసైటీకి చేరుకొని మొదట సాధారణ క్రేన్‌తో కూల్చివేతలు ప్రారంభించింది. మధ్యాహ్నం సమయంలో బాహుబలి బుల్డోజర్ వచ్చి నేలమట్టం చేసింది. కాగా ఎలాంటి అనుమతులు లేకుండా భవనం మొదలుపెట్టి ఏడంతస్థులు పూర్తి చేసేదాకా జీహెచ్‌ఎంసీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### సొసైటీలో దాదాపు అక్రమ కట్టడాలే: రంగనాథ్

**అయ్యప్ప సొసైటీలో చాలావరకు అక్రమకట్టడాలే ఉన్నాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. వాటిపై జీహెచ్‌ఎంసీ కమిషనర్‌తో సమీక్షిస్తామని, కూల్చివేతలకు సంబంధించి హైకోర్టు నుంచి స్పష్టమైన ఆదేశాలుంటే వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అయ్యప్ప సొసైటీలో వందల మంది విద్యార్థులు, ఉద్యోగులు పలు అక్రమకట్టడాల్లో నివసిస్తున్నారని, ఆయా భవనాలకు ఫైర్‌సేఫ్టీ, నిర్మాణ అనుమతులు లేవని వివరించారు. అక్రమ నిర్మాణాలతో మురుగునీటి వ్యవస్థ కూడా బాగా దెబ్బతిన్నదని, మలమూత్రాలు రోడ్డుపైకి వస్తున్నట్టు స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని, సహకరించిన అధికారులపై చర్యలకు ప్రభుత్వానికి రిపోర్ట్ పంపుతామని వెల్లడించారు.**

# రాష్ట్రంపై చలిపంజా..

- వచ్చే మూడ్రోజులు మరింత చలి
- సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు
- పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి5:

రాష్ట్రంలో చలి పంజా విసురుతున్నది. చలిగాలులకు జనం గజగజ వణుకుతున్నారు. నాలుగు రోజులుగా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. 15 జిల్లాల్లో 10 డిగ్రీలలోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం 8గంటలు దాటినా మంచు, చలి తీవ్రతతో ప్రజలు ఇంట్లోంచి బయటికి వచ్చేందుకు జంకుతున్నారు. పొగమంచుతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.




ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో కనిష్ఠంగా 5.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యూ)లో 6, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.1, ఖమ్మం జిల్లా తల్లాడలో 7.4, రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో 7.9, నిర్మల్ జిల్లా పెంబిలో 8, కామారెడ్డి జిల్లా డోంగ్లిలో 8.3, మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్‌లో 9.2, వికారాబాద్ జిల్లా కోట్‌పల్లిలో 9.3, మంచిర్యాల జిల్లా నెన్నెలలో 9.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. సూర్యాపేట జిల్లా మినహా అన్ని జిల్లాల్లో 15 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ఆయా జిల్లాలకు అధికారులు ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీచేశారు. నిరుటితో పోలిస్తే అన్ని జిల్లాల్లో సాధారణ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల వరకు పడిపోయినట్టు వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. రానున్న మూడ్రోజులు రాష్ట్రంలో చలితీవ్రత ఎక్కువగానే ఉంటుందని తెలిపారు. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలతోపాటు సంగారెడ్డి జిల్లాలో చలితీవ్రత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు గ్రేటర్ హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉదయం పూట గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలుగా, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 14 డిగ్రీలుగా నమోదవుతున్నట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# మినర్వా హోటల్‌లో అగ్నిప్రమాదం

హిమాయత్‌నగర్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి5:

ప్రమాదవశాత్తు ఓ హోటల్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ సంఘటన నారాయణగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. స్థానికులు, డీఎస్పై వెంకటేశ్ వివరాల ప్రకారం.. హిమాయ త్‌నగర్ ప్రధాన రహదారిలో ఉన్న మినర్వా హోటల్‌లో ఆదివారం రాత్రి ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. హో టల్‌లోని కిచెన్‌లో దట్టమైన పొగలు వచ్చి మంటలు వ్యాపించాయి. దీంతో హోటల్ సిబ్బంది అప్రమత్తమై పోలీసులకు సమాచారం అం దించగా..వారు అగ్ని మాపక సిబ్బందిని పిలిపించారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కిచెన్‌లో ఉన్న సామగ్రి, ఇతర వస్తువులు కాలిబూడిదైయ్యాయి. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్‌తోనే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అగ్నిమాపక శాఖ సిబ్బంది భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## తొర్రూరు మండల తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులుగా తాళ్ళ మల్లయ్య గౌడ్

(మొదటిపేజీ తరువాయి..)

బంద్‌లు, నిరసనలు, నిరాహార దీక్షలు చేస్తూ అలుపెరుగని పోరాటం చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తరువాత, ఆనాటి ప్రభుత్వం ఉద్యకారులకు ఎలాంటి తోడ్పాటు అందించలేదు, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి లేకపోతే ఉద్య మకారులు అందరూ కలిసి న్యాయ పోరాటం చేస్తామని అధ్యకులు తాళ్ళ మల్లయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల తెలంగాణ ఉద్యమకారులు అందరూ పాల్గొన్నారు.



## సాగు భూమి ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 5:

అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లా డుతూ.. తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో రైతు సంక్షేమ ప్రధాన ఎజెండాగా క్యాబినెట్ నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు మరియు అచ్చంపేట నియోజకవర్గ ప్రజల తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి ప్రజల తరఫున లేక ధన్యవాదాలు తెలియజేస్తు న్నాం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ సమావేశంలో సాగు భూమి ప్రతి ఎకరాకు సంవత్సరానికి రూ.12 వేల రైతు భరోసా ఇవ్వడం జరుగుతోంది రైతు భరోసాకి ఆమోదముద్ర ఇందిరమ్మ ఇళ్లు బీసీ రిజర్వేషన్లు నూతన మండలాల ఏర్పాటు నూతన రేషన్ కార్డుల జారీ సన్న బియ్యం పంపిణీ మొదలైన ప్రజా సంక్షేమ లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.వరంగల్ డిక్లరేషన్ లోని రైతులకు ప్రకటించిన వరి ధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయల బోనస్ రైతులందరికీ అందజేయడం జరిగింది .అర్హులైన రైతులకు రుణమాఫీ కావడం జరిగింది.. రెండు లక్షల పైనున్న రైతులకు కొన్ని సాంకేతిక కారణాల వల్ల జరగలేదు వాటిని కూడా వ్యవసాయ శాఖ మంత్రి ముఖ్యమంత్రిగ దృష్టికి తీసుకువెళ్లి త్వరలో వారికి కూడా రుణమాఫీ కావడం జరుగుతుంది ప్రభుత్వం పంట నష్టపరిహారం కూడా అచ్చంపేట నియోజకవర్గంలో రైతులకు పరిహారం నేరుగా వారి అకౌంట్లోనే 9 కోట్ల 35 లక్షలు జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ నరసింహారావు, కో ఆప్షన్ రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఎకరాకు 15000 ఇవ్వాలి

**- సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు**

అచ్చంపేట నియోజకవర్గ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 5




తెలంగాణ రాష్ట్ర నూతన ప్రజా ప్రభుత్వం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన రైతు భరోసా హామీని వెంటనే అమలు చేయాలని ఎకరాకు 15000 చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నాగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వానకాలం ముగిసి యాసంగి కాలం వచ్చిన ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా చెల్లించకుండా అనేక రకాల అడ్డంకులు కల్పిస్తూ ఇచ్చిన మాట నిలుపుకోలేదని ఆయన ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు ఎన్నికలకు ముందు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ వేదికగా రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అసంపూర్తిగా ఉన్నాయని ఆయన అన్నారు కేవలం మహిళల ఫ్రీ బస్సు కల్పించి గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన వానాకాలం యాసంగికాలం రైతు భరోసా ఒక్కొక్క రైతుకు 30 వేల రూపాయల చొప్పున చెల్లించవలసి ఉండగా ఎకరాకు 6000 చెల్లిస్తామని నిన్న క్యాబినెట్ సమావేశాల్లో చెప్పడం రైతులను మోసం చేయడమేనని ఆయన అన్నారు అందులో భాగంగా రైతు భరోసా కు రైతులను దరఖాస్తు చేసుకోమనడం రైతులు డిక్లరేషన్ ఇవ్వాలని చెప్పడం రైతులను నమ్మకం లేని వ్యక్తులుగా చూడడం సరైన నిర్ణయం కాదని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో కౌలు రైతులకు 12000 ఇస్తామని ప్రకటించి ఎటువంటి నిబంధన నియమాలు చెప్పకపోవడం కేవలం ప్రకటనలు చేసి ప్రజలను పక్కదోవ పట్టించడమేనని ఆయన అన్నారు ఇప్పటికైనా తెలంగాణ నూతన ప్రజా ప్రభుత్వం రైతులకు ఎకరాకు 15000 రైతు భరోసా చెల్లించాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా రైతులను చేరదీసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు దేశ్య నాయక్ ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు ఎం శ్రీనివాసులు నరసింహ డి ఈశ్వర్ పొదిల రామయ్య మల్లేష్ శంకర్ నాయక్ శివ వర్మ కొంపల్లి అశోక్ నాగరాజు దశరథం బాలస్వామి తార సింగ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించే అందుకే పొలం బాట కార్యక్రమం

**-ఏఈ రమేష్ బాబు**

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 05

విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకే పొలంబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రమేష్ అన్నారు. ఆదివారం బొమ్మకల్లు గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ రమేష్ బాబు మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణ పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. గృహ, వ్యవసాయ విద్యుత్ వైర్ల నాణ్యత ప్రమాదం కలిగిన వాటిని వినియోగించుకోవాలన్నారు. వ్యవసాయ మోటర్లకు స్టార్టర్ బాక్సులు విధిగా వాడాలని, ఎర్త్ చేసుకోవడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న లూజ్ లైన్, విద్యుత్ స్తంభాలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రతి ఇంటికి మీటర్ బిగించుకోవాలని, గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యుత్తును దుబారాగా వాడకుండా అవసరం నిమిత్తం వాడుకొని విద్యుత్తును ఆదా చేయాల్సిన అవసరం మనపై ఉందన్నారు. కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ లు, లైన్ మెన్, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## క్రిస్టియన్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 05:

క్రిస్టియన్ల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లో క్రిస్టమస్ లవ్ ఫీస్ట్ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా జంపన ప్రతాప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... క్రిస్టియన్లకు ప్రత్యేకంగా గ్రేవ్యార్డ్ ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు కృషి చేయనున్నట్లు ఇందుకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ సహకారం ఉంటుందని అన్నారు. ప్రతి చర్చ్ ద్వారా క్రిస్టియన్ల సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ బి. ఎన్. మూర్తి, పాస్టర్ జాన్, విక్టర్, రెవరెండ్ జీవరత్నం, బి. శాంత రత్నరాజు, పీ. నాగేశ్వర్ రావు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తార ఆశ్రమం పేద విద్యార్థులకు గొప్ప వరం



**వివిధ క్రీడలలో రాష్ట్ర జాతీయ స్థాయిలో గోల్డ్ విన్ సాధించిన విద్యార్థులు.**

**24వ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న సిడబ్ల్యుసి ప్రతినిధులు.**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 05:

కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్ పల్లిలోని తార చిల్డ్రన్స్ హోమ్ 24వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని, తార ఫౌండర్ డైరెక్టర్ జోస్ మాథ్యూ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధి నబి, సినీ ప్రొడ్యూసర్ చిట్టిబాబు లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జోస్ మాథ్యూ మాట్లాడుతూ... అనాధ, పేద పిల్లలను అక్కున చేర్చుకొని వారి జీవితాలలి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఎంతో కృషి చేస్తున్నామని చెప్పారు. తార ఆశ్రమంలో సుమారుగా 70 మందికి పైగా విద్యార్థులు ఉంటారని, వివిధ క్రీడలలో గోల్డ్ మెడల్, బ్రాస్ మెడల్, సిల్వర్ మెడల్స్ సాధించారని తెలిపారు. సి.డబ్ల్యు.సి ప్రతినిధి నబి మాట్లాడుతూ... తార ఆశ్రమం పేద విద్యార్థులకు గొప్ప వరం అని, డైరెక్టర్ జోస్ మాథ్యూ విద్యార్థులను చాలా చక్కగా చూసుకుంటారని, చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ విద్యార్థులకు సహకరిస్తూ, రాష్ట్ర జాతీయస్థాయిలో వివిధ క్రీడలలో గోల్డ్ మెడల్స్, సాధిస్తున్నారని విద్యార్థులు అభినందించారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఫ్యాక్టరీస్ స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ దూసిరేవి, కార్తీక్, వరసాల పద్మ, కుమార్ రాజు,

## పరిశుద్ధ కార్మికులకు సేఫ్టీ కిట్స్ పంపిణీ

**యూత్ కాంగ్రెస్ నాయకుడు సోహెల్ ను అభినందించిన స్పీకర్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 05:




మానవ సేవే మాధవసేవ అని పరిశుద్ధ కార్మికులు సమాజానికి చేస్తున్న సేవ వలె, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, వారు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. న్యూ బోయిన్ పల్లి పబ్లిక్ సెక్టర్ కాలనీలోని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సోహెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన, పరిశుద్య కార్మికులకు సేఫ్టీ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్, ముప్పిడి గోపాల్ లతో కలిసి స్పీకర్ గడ్డం ప్రసాద్ హాజరై పరిశుద్య కార్మికులకు కిట్స్ పంపిణీ చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ... కాలనీ, బస్తీలు, శుభ్రంగా ఉన్నాయంటే పరిశుద్ధ కార్మికుల కృషి అని, పరిశుద్ధ కార్మికులు వారి ఆరోగ్యాలను పణంగా పెట్టి సమాజకోసం పనిచేస్తున్నారని, వారి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలాన్ని పరిశుద్ధ కార్మికులకు అందేలా చూస్తానని, పరిస్థితి కార్మికులకు ఎలాంటి సమస్య ఉన్న ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని, ప్రతి నెల వారి కోసం హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ట్రేచింగ్ ల్యాండ్ ఉందాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అక్కడ పరిశుద్య కార్మికులకు ఇండ్లు కట్టించే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక విద్యకు పెద్ద పీట వేస్తాం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:




ఆధునిక సాంకేతిక విద్యకు తెలంగాణలో పెద్ద పీట వేస్తామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల్ల చిన్నా రెడ్డి అన్నారు.ఆదివారం వనపర్తి శ్రీ రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో గత నెలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఐఐటి టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతి ప్రదాన%శీ% చేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ%శీ% విద్య వ్యవసాయ పారిశ్రామిక రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడానికి చిత్తశుద్ధితో పని చేస్తుందని,నేటి విద్యార్థులు ఆధునిక సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవడానికి కష్టపడి చదివాలని పిలుపునిచ్చారు. వనపర్తినీ విద్యా రంగంలో ముందు వరుసలో నిలపడానికి విద్యాహబ్ గా మార్చడానికి తన వంతు ప్రయత్నం చేశానన్నారు. వైద్య సాంకేతిక విద్యకు సంబంధించిన స్టడీ సర్కిల్ ఇక్కడ ఏర్పాటు చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు నిర్వహించడం అభినందనీయమని అవి విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి ఎంతో దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం పిల్లలను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో ఉందని చిన్నారెడ్డి వివరించారు.ఈ టాలెంట్ టెస్ట్ ను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ దేశి రాములు యాదవ్ ఎంతైనా అభినందనీయులని ఆయన కొనియాడారు. అనంతరం విజేతలకు చిన్నారెడ్డి నగదు పారితోషికం శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు.

ఈనాటి కార్యక్రమంలో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్,డిసిఇబి జిల్లా సెక్రటరీ సూర చంద్ర శేఖర్,మండల విద్యాశాఖాధికారులు మద్దిలేటి, శ్రీనివాస్ గౌడ్,%ూజ+ూ% కె.గణేష్ కుమార్,స్పెక్ట్ర ఐఐటి కృష్ణ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు సురభి శ్రీనివాస్ రావు,మహిపాల్ రెడ్డి,హరిప్రసాద్,ఆర్.శ్రీనివాస్,వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు షఫీ,రాజేంద్రచారి,చిత్ర,మద్దిలేటి, ప్రవీణ్, భాస్కర్ వివిధ విద్యాసంస్థల అధినేతలు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పంటలు పండించే ప్రతి రైతుకు రైతు భరోసా

## -కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

తెలంగాణ రాష్ట్రంలో పంటలు పండించే ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద 12 వేలు ఇవ్వనుందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో జనవరి 26 నుంచి రైతు భరోసా కింద ఎకరాకు 12000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కుటుంబ రైతులందరికీ ఏడాదికి 12,000 అలాగే 10 ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు పాలమూరు ముద్దుబిడ్డ మాజీ ఎంపీ దివంగత నేత జైపాల్ రెడ్డి పేరు పెట్టేందుకు క్యాబినెట్ తీర్మానించినట్లు ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తులకు ఆహ్వానం

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 5



తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీ, జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు అడ్మిషన్ల కోరుతూ దరఖాస్తు స్వీకరణను జరుగుతుందని అచ్చంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగినది. 2024 -25 వ సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు 5వ తరగతి ప్రవేశ పరీక్ష రాయుటకు అర్హులు అదేవిధంగా 6 7 8 9 తరగతుల్లో ఉన్న బ్యాక్ లాక్ సీట్లకోసం దరఖాస్తు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేస్తూ ఈ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలకు సంబంధించిన దరఖాస్తు కోసం మీ దగ్గరలో ఉన్న గురుకులాలలో సాయంత్రము నాలుగు గంటల తరువాత హెల్ప్ డెస్కను సాంప్రదించవచ్చు అని తెలియజేశారు. దరఖాస్తు దరఖాస్తు చివరి తేదీ 01 ఫిబ్రవరి 2025, దరఖాస్తు చేయవలసిన వెబ్సైట్ %స్త్రషెవ్. ఎస్త్రస్త్ర. స్త్రశీజ. అఅ% అదేవిధంగా దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన సర్టిఫికెట్ 1) కులం సర్టిఫికెట్ 2) ఆదయ సర్టిఫికెట్ 3) బర్త్ సర్టిఫికెట్ 4) పాస్ పోర్ట్ సైజ్ ఫోటో 5) ఆధార్ కార్డ్ 6) బోనఫైడ్ అదేవిధంగా వంద రూపాయలు ఫీజు నా చెల్లించి ఉంటుందని తెలియజేశారు.

# సంగారెడ్డి జిల్లా పి.ఎస్టీల (PST)ఏకగ్రీవం ఎన్నిక

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) జనవరి : 5


సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం ఈరోజు స్థానిక విద్యా భారతి స్కూల్లో జిల్లాలోని అన్ని మండలాల పిఎస్టీలు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి జిల్లా అధ్యక్షుని మరియు ప్రధాన కార్యదర్శి సెక్రటరీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది విత్తి కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణము మరియు మండలము కొండాపూర్ మండలం , జైరాబాద్ పట్టణము మండలము, అత్నూర మండలము, చౌటకూర్ మండలము, పుల్కల్ మండలము, ఆర్సిపూర్ మండలం, పట్టణము మునిపల్లి మండలము, వట్పల్లి మండలము, అధ్యక్షులు కార్యదర్శులు, కోశాధికారులు... పెద్ద ఎత్తున పాల్గొని ఏకగ్రీవంగా జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ గారిని అధ్యక్షునిగా, మందాపురం శ్రీకాంత్ గారిని ప్రధాన కార్యదర్శిగా, పుట్టి బాలరాజును జిల్లా కోశాధికారిగా అందరూ ఎన్నుకోవడం జరిగింది. తధానంతరం జిల్లాలోని వివిధ మండలాల పదవీకాలం ముగిసిన తర్వాత కొత్తగా ఎన్నుకున్న పి ఎస్ టి లకు వారికి నియామక పత్రాన్ని మరియు సన్మానాన్ని చేయడం జరిగింది. జిల్లా మిగతా కార్యవర్గాన్ని వారం పది రోజుల్లో ప్రకటించి, జిల్లా యొక్క




కార్యవర్గ సమావేశం అతి తొందరలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇట్టి ఏక ఏకగ్రీవ తీర్మారాన్ని ఆర్సిపూర్ అధ్యక్షులు అనిల్ కుమార్ గారు, జహీరాబాద్ అధ్యక్షులు రాజుగారు, కొండాపూర్ సీనియర్ ఫోటోగ్రాఫర్ జనార్దన్ గారు ముగ్గురు కలిసి ఈ యొక్క ఏకగ్రీవ తీర్మానాన్ని వారి సమక్షంలో అందరి అభిప్రాయం తీసుకొని ప్రకటించడం జరిగింది. మాపై నమ్మకం నుంచి మల్లొకసారి జిల్లా పిఎస్లను ఎన్నుకున్నందుకు జిల్లా పక్షాన మరియు జిల్లా ఫోటోగ్రాఫర్ల అందరి పక్షాన మమ్మల్ని నియమించిన పెద్దమనుషులకు మరియు మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని ఏకగ్రీవంగా చేపించిన అన్ని మండలాల పిఎస్టిలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుంది.

# ప్రజా నాయకుడు కేటీఆర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్



ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అమలు కాని హామీలపై గట్టిగా నిలదీస్తున్న కేటీఆర్ ప్రజా నాయకుడని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రావుల చంద్రశేఖర రెడ్డి, ఆల వెంకటేశ్వర రెడ్డిలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ లోని బిఆర్ఎస్ కార్యాలయంలో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కేటీఆర్ నేతృత్వంలో రాబోయే రోజుల్లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాను మరింత అభివృద్ధి చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక అవినీతి నిర్బంధ పాలనను ఎప్పటికప్పుడు నిలదీస్తూ ప్రజల పక్షాన పోరాడుతూ అదే సమయంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు నూతన ఉత్తేజాన్ని ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తూ పార్టీని కొత్త పుంతలు తొక్కిస్తున్న కేటీఆర్ నాయకత్వం స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# భారతీయ జనతా పార్టీ సమీక్ష సమావేశం

ఫోకస్ న్యూస్ ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) జనవరి 5

సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మున్సిపల్ ఎలక్షన్ గురించి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ గౌరవ మాధవనేని రఘునందన్ రావు గారు మరియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గారు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ కౌన్సిలర్లు మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.